

గులాబీ బాస్ కేసీఆర్‌ను ఆప్యాయంగా హత్తుకుంటున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, చిత్రంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## గులాబీ బాస్‌ను కలిసిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

నవా బ్‌పేట, నవంబర్ 16: మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి శనివారం బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఎర్రవల్లి ఫాంహౌజ్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. కేసీఆర్ ప్రత్యేక ఆహ్వానం మేరకు లక్ష్మారెడ్డి కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు నిత్యం అందుబా టులో ఉంటూ.. కాంగ్రెస్ ప్రజావ్య తిరేక విధానాలను ఎండగట్టాలని సూచించినట్లు లక్ష్మారెడ్డి తెలిపారు. వారి వెంట కేటీఆర్ ఉన్నారు.



బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను శనివారం ఎర్ర వల్లిలోని వ్యవ సాయ క్షేత్రంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్‌ఎస్ నేత ఉప్పల వెంకటేశ్ మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 27న హైదరా బాద్‌లో తన చిన్న కుమారుడు డాక్టర్ అనిల్ వివాహానికి రావాలని ఆహ్వానపత్రిక అందజేశారు. *– కల్వకుర్తి, నవంబర్ 16*

## పాలమూరు నీళ్లు పారించాలి

- పీఆర్‌ఎల్‌ఐ ప్రధాన కాల్వ వెంటనే పూర్తి చేయాలి
- మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత నాగం జనార్దన్‌రెడ్డి
- ప్రాజెక్టు పెండింగ్ పనుల పరి శీలన

కొల్లా పూర్, నవంబర్ 16 : కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి సాగునీరు పారించాలని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత నాగం జనార్దన్‌రెడ్డి డిమాండ్ చేశారు. పీఆర్‌ఎల్‌ఐ మూడో ప్యాకేజీలోని కుడికిళ్ల-తీర్నాంపల్లి మధ్య పెండిం గ్‌లో ప్రధాన కాల్వ పనులు చేపట్టాలన్నారు. శనివారం కొల్లాపూర్ మండలంలోని సన్న పురెండా నుంచి కుడికిళ్ల, తీర్నాంపల్లి శివారుల వరకున్న పీఆర్‌ఎల్‌ఐ ప్రధాన కాల్వ పనులను నాగర్‌క ర్నూల్, కొల్లా పూర్ బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ప్రాజెక్టులపై, కృష్ణానది నీటి విని యోగంపై పలు సూచనలు చేశారు. 30మీటర్ల లోతులో మూ డు కిలో మీటర్ల తీర్నాంపల్లి టన్నల్ ప నుల వరకు పనులు పూర్తి చేస్తే 6.50 టీ ఎంసీలతో ఎదుల రిజర్వాయర్, వట్టెం రిజర్వాయర్‌లో 9 టీఎంసీలు, కరివెన రిజర్వాయర్‌లో 19 టీఎం సీలతో ఉదండాపూర్ వరకు నీళ్లను తీసుకెళ్లవచ్చన్నారు. ఈ మూడున్నర కిలో మీటర్లు ఏ డా దిలో గా పూర్తి చేసి ఉంటే బాగుండేదన్నారు. ఉత్త మ్‌కుమార్‌రెడ్డి పంప్‌హౌస్ వద్ద దిగి వెళ్లాడు. మోటర్లు ఆన్‌చేస్తే నీళ్లు చెరువుల్లోకి వెళ్లవు కదా.. ప్రధాన కాల్వ పెండింగ్ పనులను పరి శీలించి వెళ్లి ఉంటే సరి పోయేదన్నారు. ఉత్త మ్‌కుమార్‌రెడ్డి పీఆర్‌ఎల్‌ఐ ప్రధాన కాల్వ వెంట నడిచి పరిశీలిం చాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కృష్ణానది నీళ్లు సముద్రంలో కలవడం తోపాటు పోతిరెడ్డిపాడు ద్వారా ఏపీ వాళ్లు తర లించుక పోయారన్నారు. ముఖ్యమంత్రి మన జిల్లా వాడేనని పెండింగ్ పనులు పూర్తి చేసి జన్మధన్యం చేసుకోవాలన్నారు. ప్రభుత్వంపై, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులపై ఘాటైన విమర్శలు సంధిం చారు.



పీఆర్‌ఎల్‌ఐ ప్రధాన కాల్వ పనులు పరిశీలిస్తున్న నాగం

## ఇథనాల్ కంపెనీతో వలసలే శరణ్యం

- ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ చౌరస్తా, నవంబర్ 16: ఇథనాల్ కంపెనీ ఏర్పాటుతో మా గ్రామాల్లో పంట పొలాలు బీడుగా మారే అవకాశం ఉందని, ఈ ఫ్యాక్టరీ నిర్మాణం చేపడితే రైతన్నలకు వలసలు తప్పవని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రా మిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడితో రాజోళి మండలానికి చెందిన రైతులు గోడు వెళ్ల బోసుకున్నారు. శనివారం రాజోళి మండలానికి చెందిన పలు గ్రామాల రైతులు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు ఇథనాల్ కంపెనీ నిర్మాణం నిలిపివేయాలని విన తిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. రాజోళి మండలంలో 2009లో వచ్చిన వరదలతో రైతులు, ప్రజలు నష్టాలను చూశామన్నారు. ఇప్పుడు ఇథనాల్ కంపెనీ నిర్మాణం చేపడితే పెద్దధన్వాడ, చిన్నధన్వాడ, నసనూర్, మాన్‌దొడ్డి, చిన్న తండ్రపాడు, నౌరోజి క్యాంపు, వేణిసోం పురం, కేశవరం, తుమ్మిళ్ల, పచ్చర్ల, తనగల, పెద్దతాం డ్రపాడు, రాజో ళిలో పంటపొలాలు కలుషితమై బీడుగా మారుతాయని, కలుషితంతో ప్రజలు అనా రోగ్యాలబారిన పడుతారని ఆవేదన వ్యక్తం చేశారు. మా గ్రామాల సమ స్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేను కోరారు. దీంతో ఎమ్మెల్సీ చల్లా, ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ.. సమ స్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాజోళి మండలాల రైతులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న రాజోళి మండలం రైతులు

## ఉపాధి అవినీతిపై విచారణ

- ఫిర్యా దుదారులకు అనుమతి ఇవ్వక పోవడంతో ఉద్రిక్తత
- అధికారులు నచ్చజెప్పడంతో శాంతించిన స్థానికులు

మరికల్, నవంబర్ 16: మండలంలోని కన్మనూర్‌లో ఉపాధి హామీ పనుల్లో చోటుచేసున్నదనే ఆరోపణతో అధికారులు శనివారం విచారణ చేపట్టారు. అయితే విచార ణకు ఫిర్యా దుదులను అధికారులు నిరాకరిం చడంతో కొంతసేపు వాగ్వాదం చోటుచేసున్నది. అనంతరం అధికారులు ఫిర్యా దుదారులకు నచ్చజెప్పడంతో గ్రామస్తులు శాంతించారు. వివరాలిలా.. మరికల్ మండలంలోని కన్మనూర్‌లో ఉపాధి హామీ పనుల్లో రూ. 2.75కోట్లు అవినీతి చోటుచేసున్నదని గ్రామస్తులు ఇటీవల పాల మూరు ఎంపీ డీకే అరు ణకు తెలిపారు. స్పందిం చిన ఎంపీ వెంటనే నారాయ ణపేట కలెక్టర్ సిక్తాప ట్నాయ క్‌కు విచారణ చేప ట్టాలని ఆదేశిం చారు. కలెక్టర్ ఆదేశాలతో శనివారం కన్మనూర్‌లో విచారణ అధికారిగా మక్తల్ ఎంపీడీవో రమేశ్ ఆధ్వర్యంలో విచారణ చేప ట్టారు. జీపీ కార్యాలయంలో చేప ట్టిన విచార ణకు ఫిర్యాదుదారులు మేము కూడా వస్తామని చెప్పడంతో అధికారులు నిరాకరిం చారు. దీంతో ఫిర్యాదు దారులు రావొద్దనే విషయం లిఖిత పూర్వకంగా రాసివ్వాలని ఫిర్యా దుదారులు పట్టుబ ట్టారు. ఫిర్యాదుదారులు, ఫీల్డ్ అసిస్టెంట్ వస్తే విచారణ పూర్తిస్థాయిలో జరి పించలేమని, ఘర్షణ వాతావరణం నెలకొంటుందని విచారణ అధికారి సూచించడంతో గ్రామస్తులు శాంతించారు. అనంతరం గ్రామంలో 30మంది కూలీలను విచారించారు. విచారణలో కొంత మంది రైతులు పనులకు వెళ్లకున్నా పనులు చేసినట్లు తెలిపారు. మరి కొంత మంది పనులు చేసినట్లు తెలిపారు. కూలీల జాబ్‌కార్డులు ఫీల్డ్ అసిస్టెంట్ వద్దే ఉన్నాయని కూలీలు తెలిపారు. అలాగే ధన్వాడ ఈసీ ప్రసన్నకుమార్, నారాయ ణపేట ఏపీవో మొగులప్ప, మక్తల్ ఏపీవో శ్రీనివాసులు బృందం గ్రామంలో ఉపాధి హామీ పనులు ఎక్కడెక్కడ చేశారో తెలుసు కొని పరి శీలిం చారు. ఈ సందర్భంగా విచారణ అధికారి మాట్లాడుతూ.. కూలీలతో విచారణ చేశామని, ఫీల్డ్‌లో కూడా విచారణ చేశామని, అవీనితి జరి గిందా.. లేదనేదానిపై కలెక్టర్‌కు నివేదిక అంద జేస్తామన్నారు. కార్య క్రమంలో ఎంపీడీవో కొండన్న, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.



విచారణ అధికారితో మాట్లాడుతున్న కన్మనూర్ గ్రామస్తులు



కంపెనీని ఏర్పాటు చేయొద్దంటూ నిరసన తెలుపుతున్న స్థానికులు (ఫైల్)

# ఇథనాల్ చిచ్చు!

- పెద్ద ధన్వాడ సమీపంలో 29 ఎకరాల్లో కంపెనీ
- 12 గ్రామాల్లో 10 వేల ఎకరాలపై ప్రభావం
- తుంగభద్ర జలాలు కలుషితమయ్యే ప్రమాదం
- బీళ్లుగా మారనున్న పచ్చని పొలాలు
- అభిప్రాయ సేకరణ చేయకుండానే పనులు
- కంపెనీ వద్దంటూ రైతుల తిరుగుబావుటా..
- స్థానికులకు ప్రజా సంఘాలు, పార్టీల మద్దతు
- అడ్డుకుంటే కేసులే అంటూ పోలీసుల బెదిరింపు
- స్పందించని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు



కంపెనీ స్థలం పక్కనే సాగవుతున్న పంట

గద్వాల/అయిజ, నవంబర్ 16 : పచ్చటి పొలాలు, పక్కనే తుంగభద్ర నదీతీరాన ప్రశాంత మైన వాతావర ణం లో 12 గ్రామాల ప్రజలు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఆ గ్రామాల ప్రజలు, రైతులకు ఇథనాల్ కంపెనీ ఏర్పాటవుతుందన్న పిడుగులాంటి వార్త తెలిసింది. పచ్చని పొలాలు, పల్లెలు, నదిని కలుషితం చేసే ఫ్యాక్టరీ మాకొద్దంటూ ఆందోళనకు సిద్ధమయ్యారు. ఇథనాల్ ఫ్యాక్టరీ పేరు వినగానే రైతులు ఉలిక్కిపడుతున్నారు. గాలి, నీరు, తినే పంటలను కలుషితం చేసే ఫ్యాక్టరీ మాకొద్దంటూ రాజోళి మండలం పెద్ద ధన్వాడ గ్రామస్తులు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నారాయణపేట జిల్లా చిత్తనూర్‌లో ఇలాంటి ఫ్యాక్టరీని అక్కడి రైతులు, ప్రజలు అడ్డుకొన్నారు. ఆరోగ్యాలకు ముప్పుతో పాటు పొలాలను నాశనం చేసే పరిశ్రమను జోగుళాంబ గద్వాల జిల్లాలో గాయత్రీ రెన్యూవబుల్ ఫ్యూయల్స్ ఇథనాల్ పేరుతో ఏర్పాటు చేస్తున్నారు. జీపీ తీర్మానం లేకుండా, ప్రజా అభిప్రా యాలు సేకరించకుండా.. కంపెనీ ఏర్పాటుకు సన్నా హాలు చేస్తుండడం అందుకు సంబం ధించిన రోడ్డు, విద్యుత్ పనులు చేస్తుండడంతో 12 గ్రామాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. నిత్యం ఆందో ళనలు చేయడం తోపాటుకలెక్టర్, ప్రజాప్ర తిని ధులకు విన తిపత్రాలు అంద జేస్తున్నారు. ఇంత జరు గుతున్నా స్థానికులకు తెలియకుండా కంపెనీ పనులు చకచకా సాగుతున్నాయి. కాసులకు కక్కుర్తిపడ్డ అధికారులు పంటపొ లాలు ఏమైతేనేమి, రైతులు రోడ్డున పడితే మాకేం టన్నట్లు ఫ్యాక్టరీకి ఇరిగేషన్ అధికారులు నీటిని కేటా యిం చారు. ఎప్పటికీ ఒక టీఎంసీ నిల్వ ఉండేలా అధికారులు అనుమ తులిచ్చారు. తుంగభద్ర నది నుంచి రెండు మోటర్ల ద్వారా నీటిని నిరంతరం ఇథనాల్ ఉత్పత్తికి విని యోగిం చుకునేలా చర్యలు చేపట్టారు. ప్రతిరోజూ సుమారు లక్షా ఇరవై వేల లీటర్ల ఇంధనం ఉత్పత్తి చేసేలా రూ.189 కోట్లతో ఫ్యాక్ట రీని ఏర్పాటు చేస్తున్నారు. కంపెనీ నుంచి వెలువడే రసాయనాలు సమీపంలోని వాగులోకి వదిలేలా ప్రణా ళిక సిద్ధం చేశారు. ఆ వాగు నీరు తుంగభద్రలోకి వెళ్లడంతో కలుషితమయ్యే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. విద్యుత్ శాఖా ధికారులు వారికి అవ సర మైన కరెంట్‌ను అందిం చడానికి ఓకే చేశారు. ఈ విషయం తెలిసిన రైతులు ఫ్యాక్టరీ నిర్మాణం చేపడితే బంగారు పంటలు పండే భూములు తమ కండ్ల ముందే బీళ్లుగా మారుతున్నాయని తెలిసి ఆందో ళన చెందుతున్నారు. మాకూ.. మా గ్రామాలకు, పంటలకు హాని కలిగించే పరిశ్రమ నిర్మిం చొద్దంటూ ఆందో ళనకు సిద్ధమ య్యారు.

***వివరాల్లోకి వెళ్తే..***

రాజోళి మండలం పెద్దధన్వాడ సమీపంలో గాయిత్రీ సహజ ఇంధన కర్మాగారం ఆధ్వర్యంలో సుమారు 29 ఎకరాల్లో ఇథనాల్ ఫ్యాక్టరీ నెల కొల్పుతున్నారు. ఇటీవల పనులు ప్రారం భించేం దుకు ప్రయత్నిం చగా గ్రామస్తులు అడ్డుకున్నారు. అయితే అక్కడికి రెవెన్యూ అధికారులు, పోలీసులు వెళ్లి స్థానికులతో చర్చించిన తర్వాతే పనులు చేపడుతారని చెప్పారు. కానీ, కంపెనీ యాజమాన్యం తిరిగి విద్యుత్ స్తంభాలు పాత డానికి ఏర్పాటు చేయగా మరో సారి అడ్డుకున్నారు. ఫ్యాక్టరీ మాకొద్దంటూ కలెక్టరేట్ వద్ద ఆందో ళనలు చేప ట్టారు. అయినా కంపెనీ పనులు ప్రారంభించే ప్రయత్నం చేస్తుండడంతో ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా 12 గ్రామాల్లో ఊరూరా ఉద్యమాలు మొదల య్యాయి.

***దళితులు రోడ్డున పడే అవకాశం..***

కేసీఆర్ ప్రభుత్వం పెద్దధన్వాడలోని నిరు పేద దళితులకు 152 ఎకరాలు కేటా యిం చింది. ఇక్కడ ప్రస్తుతం పొగాకు, మిరప, వేరు శగ, కంది సాగు చేసు కొని జీవిస్తున్నారు. వీరి పొలాల పక్కనే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు కావడంతో భూములు సాగు చేసు కొని జీవించే దళితులకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. వారికి వ్యవసాయ భూమి లేక ఆర్థికంగా ఇబ్బందులు పడే అవకాశం ఉందని వాపో తున్నారు. 2009లో తుంగభద్ర నదికి వరదలు వచ్చిన సమయంలో ప్రభుత్వం ప్రస్తుతం ఫ్యాక్టరీ నిర్మాణం చేసే పొలం పక్కనే దళితులకు ఇండ్లు నిర్మిం చుకునేం దుకు ఆరెకరాల భూమిని నాటి సర్కారు కేటా యించింది. సమీపంలోనే కంపెనీ ఏర్పాటవుతుండడంతో భవిష్య త్‌లో అనా రోగ్యం బారినపడే అవకాశం ఉన్నదని వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనికి తోడు కలు షిత నీరు, గాలి, పొగతో తుమ్మిళ్ల లిఫ్ట్ నీరు కూడా కలు షితమయ్యే ప్రమాదం ఉన్నది.

### ఇథనాల్ పరిశ్రమ మాకొద్దు..



ఇథనాల్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే వ్యర్థాల వల్ల పచ్చని పంటలు పండే మా భూములు బీడుగా మారే అవకాశం ఉన్నది. చిత్తనూర్, నిర్మల్ జిల్లా గుండంపల్లి, దిలావర్‌పూర్ రైతులు వ్యతిరేకిం చారు. అనా రోగ్య సమ స్యల తోపాటు పంట పొలాలు నాశనమ వుతాయి. ఫ్యాక్టరీ సమీపంలో మాకు 20 ఎకరాల పొల ముంది. ఫ్యాక్టరీ ఏర్పాటైతే బీడుగా పెట్టు కోవాల్సిన పరిస్థితి. ఉన్న భూమి పోతే మేము ఎలా బతకాలి. ఆందో ళనలు చేస్తే పోలీసులు భయపెడుతున్నారు. ఎవరికీ భయపడే ప్రసక్తి లేదు. ప్రాణా లైనా అడ్డుపెట్టి ఫ్యాక్టరీ నిర్మాణం అడ్డుకుంటాం.

*- జయరామిరెడ్డి, రైతు, పెద్ద ధన్వాడ*

### పొలాలన్నీ బీళ్లుగా మారుతాయి..



ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే మా పచ్చని పొలాలు బీడులుగా మారే అవకాశం ఉంది. ఎట్టి పరిస్థితిలో ఫ్యాక్టరీ నిర్మాణం జర గనివ్వం. గ్రామ సమీపంలో నిర్వ హిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీతో ప్రజలు, పొలాలకు తీవ్ర మైన నష్టం జరు గుతుంది. మా పంటలు దెబ్బతింటాయి. భూముల్లో గడ్డి కలు షితమై మా పశువులు తింటే వాటి ప్రాణాలకే ముప్పు. మాకు నష్టం కలిగించే దేనినైనా అడ్డుకుంటాం. పచ్చని పంట పొలాలు పండు ఈ ప్రాంతంలో ఈ ఫ్యాక్టరీ అవసరం లేదు. ఎక్కడైనా ఏర్పాటు చేసు కోరేడి.

*- నారాయణ, మాజీ సర్పంచ్, చిన్నధన్వాడ*

### పరిశ్రమను కచ్చితంగా అడ్డుకుంటాం..



తమ పచ్చని పొలాలను బీళ్లుగా మార్చి, తమ గ్రామాలను కలు షితం చేసి, ప్రజలు అనా రోగ్యం బారిన పడేసే ఇథనాల్ ఫ్యాక్ట రీని ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరుతాం. శాంతియుతంగా ఉద్యమాలు చేస్తాం. మా సమ స్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. సమస్య పరి ష్కారమయ్యే వరకు ఉద్యమాన్ని కొన సాగిస్తాం.

*- వీరేశ్‌గౌడ్, పెద్దధన్వాడ*

### సహజ వనరులన్నీ విషపూరితం..

ఫ్యాక్టరీ ఏర్పాటైతే సహజ వనరులన్నీ విషపూరితమవుతాయని ప్రజలు ఆందో ళన చెందుతున్నారు. కంపెనీ నుంచి వెలువడే రసాయనాల వల్ల పెద్దధన్వాడ, చిన్న ధన్వాడతో పాటు చుట్టు పక్కల గ్రామాల పై ప్రభావం పడే అవకాశం ఉన్నది. వెలువడే రసాయనాల వల్ల నేలసారం తగ్గిపోవడం తోపాటు పంట పొలాలు పాడవడంతో పాటు నీటి వనరులు కలు షితమయ్యే ప్రమాదం లేక పోలేదు. ఈ నీళ్లు తాగిన పశువులు, చేప పిల్లలు చని పోయే ప్రమాదం ఉందని ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో వెల్ల డైంది. స్థానికులకు చర్మవ్యా ధులు, శ్వాస కోస ఇబ్బందులు తలెత్తడంతో పాటు మెదడు పనితీరుపై ప్రభావం చూపుతుందని పరిశోధనలో వెల్లడైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో తాగునీటితో పాటు గాలి కలుషితమై సుమారు 35 కిలో మీటర్ల మేర విషవాయులు వ్యాపిస్తాయని పర్యావరణవేత్తలు చెప్పినట్లు గ్రామస్తులు తెలిపారు. సంతా నోత్పత్తి తగ్గడం, క్యాన్సర్, కంటిచూపు తగ్గడం, అలర్జీ, కాలేయం, మూత్రపిండాల వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదని వైద్యులు హెచ్చరిస్తున్నా కంపెనీ మాత్రం అవేమీ పట్టించుకోకుండా నిర్మాణానికి మొగ్గుచూ పుతున్నారు.

### 12 గ్రామాలపై ప్రభావం..

ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటైతే పెద్ద ధన్వాడ, చిన్నధన్వాడ, చిన్న తాండ్ర పాడు, నౌరోజీ క్యాంపు, కేశవరం, వేణిసోంపురం, తుమ్మిళ్ల, మాన్‌దొడ్డి, నసనూర్, పచ్చర్ల, తనగల, పెద్దతాండ్రపాడ్, రాజోళి పరిధిలో సుమారు 10 వేల ఎకరాలు కంపెనీ నుంచి వెలువడే రసాయనాలతో బీడు భూములుగా మారే అవకాశం ఉంది. దీంతోపాటు వ్యర్థాలు వాగు, సమీపంలోని తుంగభద్ర నదిలో కలవడంతో నీరు కలుషితమై ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉన్నది. ఆ నీటిని 12 గ్రామాల ప్రజలు సాగు తా గునీటి విని యోగిస్తుండడంతో ఇది వారిపై దుష్ప్రభావం చూపే అవకాశం ఉండడంతో నిర్మాణాన్ని అడ్డుకుం టున్నారు.



పెద్ద ధన్వాడ శివారులో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణ స్థలంలో వెలిసిన గుడిసెలు, పనులు అడ్డుకోవడంతో నిలిచిన వాహనాలు, (ఇన్‌సెట్లో) నిర్మాణానికి వేసిన ముగ్గు

## నేటి నుంచి గ్రూప్-3 పరీక్ష

మహబూబ్‌నగర్, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఉమ్మడి మహబూ బ్‌న గర్ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 17, 18వ తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు నిర్వ హిం చనున్నారు. ఇందుకుగానూ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 19,465 మంది అభ్యర్థులకు 52 కేంద్రాలు, వనపర్తిలో 8,312 మందికి 31, నారాయణపేటలో 4,039 మందికి 13, నాగర్‌క ర్నూ ల్‌లో 9,478 మందికి 33 కేంద్రాలు, జోగుళాంబ గద్వాల జిల్లాలో 8,570 మంది అభ్యర్థులకు 25 కేంద్రాలు ఏర్పాటు చేశారు. కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఇబ్బం దులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుం టున్నారు. ఆదివారం రెండు విడుతలు, సోమవారం ఒక విడుత పరీక్ష ఉం డనున్నది. ఉదయం 8:30 నుంచి 9:30 గంటల వరకు, మ ధ్యాహ్నం 1:30 నుంచి 2:30 గంటల వరకు అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమ తించనున్నారు.

## జాతీయస్థాయి సైన్స్‌ఫెయిర్‌కు ఎంపిక

పెద్దమందడి, నవంబర్ 16: విజయవాడలో నిర్వ హిం చిన దక్షిణ భారతదేశ సైన్స్‌ఫెయిర్‌లో మండలంలోని జగత్‌పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన భువ నేశ్వరి రూపొం దిం చిన లోకాస్ట్ ఎయిర్ ప్యూరి ఫైర్ జాతీయ స్థాయికి ఎంపికైనట్లు గైడ్ టీచర్ జ్యోతిర్మయి తెలిపారు. హర్యానా (పం చకుల)లో డిసెంబర్ 16 నుంచి 21వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్‌లో భువ నేశ్వరి లోకాస్ట్ ఎయిర్ ప్యూరి ఫైర్ ప్రదర్శన ఇవ్వనున్నట్లు చెప్పారు. జాతీయ స్థాయికి ఎంపికైన భువ నేశ్వరిని కలెక్టర్ ఆదర్శ్ సురభి, డీఈవో గోవిందరా జులు, డీఎస్‌వో శ్రీనివాసులు అభినందించారు.

## మంచంపై దీపం పడి వృద్ధుడు మృతి

మదనా పురం, నవంబర్ 16: కొత్త కోట మున్సిపా లిటీలో ఓ ఇంట్లో దీపం పెట్టు కొని నిద్రిస్తున్న వృద్ధుడిపై ప్రమాదవశాత్తు దీపం పడి మృతిచెందిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకున్నది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. బలీజపల్లి శివయ్యశెట్టి(96) ఇంట్లో కొంతకాలంగా ఒక్కడే ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి యథా విధిగా భోజనం చేసి దీపం పెట్టు కొని మంచంపై పడుకున్నాడు. అర్ధ రాత్రి దీపం ప్రమాదవశాత్తు మంచంపై పడడంతో దుప్పట్లు, ఇతర దుస్తులకు నిప్పంటుకోవడంతో మంటలు వ్యాపించాయి. మంటల్లో దేవయ్యశెట్టి పూర్తిగా కాలిపోయి ప్రాణాలు కోల్పోయాడు. ఇంట్లో నుంచి పొగలు వస్తుడడంతో చుట్టుపక్కల వాళ్లు అప్రమత్తమై సహాయం చేసేందుకు ప్రయత్నిం చగా..., అప్పటికే దేవయ్యశెట్టి మృతిచెం దాడు. ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అంద లేదని ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు.

